



మాట్లాడుతున్న యూపీఎస్సీ ఇన్స్‌పెక్టింగ్ ఆఫీసర్ హరిహర్ రథ్

యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీకి ఏర్పాట్లు పూర్తి

- అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్సుల ఏర్పాటు
- 11 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ
- యూపీఎస్సీ ఇన్స్‌పెక్టింగ్ ఆఫీసర్ హరిహర్ రథ్

హనుమకొండ కలెక్టరేట్, జూన్ 13 : యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు యూపీఎస్సీ ఇన్స్‌పెక్టింగ్ ఆఫీసర్ హరిహర్ రథ్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం యూపీఎస్సీ పరీక్ష సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరిహర్ రథ్ మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన జరిగే యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు హనుమకొండ జిల్లాలో 11 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 4,730 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం టీజీఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్ తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్ష ఉదయం 9.30గంటలకు ప్రారంభమై 11.30 గంటల వరకు పూర్తి అవుతుందని, అభ్యర్థులను ఉదయం 9గంటల నుంచే పరీక్షా హాల్‌లోని అనుమతిస్తామన్నారు. అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు జరుగుతుందని, అభ్యర్థులను మధ్యాహ్నం 2గంటల నుంచి పరీక్షాహాల్‌లోకి అనుమతిస్తామన్నారు. పరీక్ష హాల్‌లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, క్యాలిక్యులేటర్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌కు అనుమతి లేదన్నారు. అభ్యర్థులను పరీక్షహాల్ గేటు వద్ద ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు, ముగ్గురు పురుష కానిస్టేబుళ్లు తనిఖీ చేస్తారని, అలాగే మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేస్తారన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాలు ఉంటా యని, పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, కాజీపేట డిప్యూటీ మునిసిపల్ కమిషనర్ రవీందర్, ఆర్టీసీ డీఎం ధరంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలకు రంగం సిద్ధం!



- రేపోమాపో ఉత్తర్వులిచ్చేలా ప్రభుత్వ కసరత్తు
- ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లు సొంత జిల్లాలకు
- పోలీసు శాఖలో పాత స్థానాలకు వచ్చేందుకు పలువురి ప్రయత్నాలు
- పోస్టింగుల కోసం ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు
- ఉమ్మడి జిల్లా అధికారుల పనితీరుపై నివేదికలు తెప్పించుకున్న సర్కారు

కలెక్టర్లు, ఎస్పీలతో పాటు పలు శాఖల ఉద్యోగులకు త్వరలోనే స్థానచలనం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల బదిలీలపై దృష్టి పెట్టింది. చాలా చోట్ల గత ప్రభుత్వం నియమించిన కలెక్టర్లు, ఎస్పీలు సహా కిందిస్థాయి అధికారులు ఉండటం.. అలాగే ఎన్నికల సంఘం నియమించిన వారు ఉండటంతో.. పరిపాలనలో ఆశించిన స్థాయిలో సహకారం లభించటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా అధికార పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు కొందరు తమకు అనుకూలురైన అధికారులను నియమించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నతాధికారులతో పాటు తహసీల్దార్లు, వైద్యులు, పోలీసు అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. త్వరలోనే వారికి స్థానచలనాలు ఉంటాయన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నేడోరేపో ఉత్తర్వులు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో మంచి పోస్టు కోసం కొందరు అధికారులు ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

బదిలీలకు కసరత్తు..

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడటంతో పాటు ఎన్నికల కోడ్ కూడా ముగియడంతో ప్రభుత్వం ఇక పరిపాలనను పరుగులు పెట్టించేందుకు కసరత్తు చేస్తోంది. దీర్ఘకాలంగా జిల్లాల్లో పని చేస్తున్న అధికారులపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వం నియమించిన కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఇతర ఉన్నతాధికారుల పనితీరుపై ప్రభుత్వం నివేదికలు తెప్పించుకుంటోంది. దీనికి తోడు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు గత ప్రభుత్వంలో నియమించిన అధికారులను తొలగించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నా రు. దీంతో అన్ని శాఖల్లో ఏళ్ల తరబడి తిష్ట వేసిన అధికారులతో పాటు ఎన్నికల కోసం వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధికారులకు బదిలీలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కిందిస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు బదిలీలు చేపట్టేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందిస్తోంది. ప్రధానంగా ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసిన అధికారుల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపినట్టు సమాచారం. కలెక్టరేట్లతో పాటు రెవెన్యూ, వైద్యారోగ్యశాఖ, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమశాఖ, దేవాదాయ శాఖల్లో అధికారులు, సిబ్బంది ఏళ్ల తరబడి బదిలీలు లేకుండా ఒకే చోట పని చేస్తుండగా.. అలాంటి వారి చరిత్ర మొత్తం ప్రభుత్వం సేకరించింది. అలాగే ఎన్నికల నిబంధనల ప్రకారం మూడేళ్లకు పైగా ఒకే జిల్లాలో పని చేస్తున్నవారిని, సొంత జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులను బదిలీ చేశారు. చాల మంది ఉమ్మడి వరంగల్ జిల్లాలో అటు ఇటుగా బదిలీ కావటంతో పాటు కొంతమంది ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు కూడా అధికారులు బదిలీ అయ్యారు. వీరందరిని కూడా సొంత జిల్లాలకు బదిలీ చేయటంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

ఉన్నతాధికారులకూ స్థానచలనం?

కొత్త ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టడంతో బదిలీలకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతోంది. ప్రధానంగా సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ఉన్నతాధికారులపై బదిలీ వేటు పడే అవకాశాలు ఉన్నాయి. 2021 అక్టోబరు 24న భూపాలపల్లి కలెక్టర్‌గా భవేశ్‌మిశ్రా బాధ్యతలు స్వీకరించగా.. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు నిర్దేశించిన పనులన్నీ విజయవంతం చేయడంతో అప్పటి వరకు ములుగు అదనపు కలెక్టర్‌గా ఉన్న భవేశ్‌మిశ్రా సతీమణి ఇలా త్రిపాఠికి పదోన్నతి కల్పించి ఆమెను ములుగు కలెక్టర్‌గా జూలైలో నియమించారు. అంతేకాకుండా భూపాలపల్లి జిల్లాలో 107 ఎకరాల ప్రభుత్వ భూమిని గులాబీ నేతలు మాయం చేసేందుకు చేసిన ప్రయత్నాలకు రెవెన్యూ అధికారులు పూర్తిగా సహకరించారని ప్రభుత్వానికి నివేదికలు వెళ్లాయి. ఈ నేపథ్యంలో భూపాలపల్లి, ములుగు కలెక్టర్లకు ఈసారి బదిలీ తప్పదనే చర్చ జరుగుతుంది. అలాగే భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే భూపాలపల్లి జిల్లాకు గతేడాది అక్టోబరులో వచ్చారు. అయితే భూపాలపల్లి ఎస్పీ పోస్టు కోసం పలువురు ఐపీఎస్‌లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఎస్పీ కూడా బదిలీల జాబితాలో ఉన్నట్టు సమాచారం. జనగామ పౌరసరఫరాల శాఖ అధికారిణి రోజారాణి సుదీర్ఘకాలంగా పని చేస్తుండగా బదిలీల్లో ఆమెకు కూడా స్థానచలనం తప్పదనే చర్చ జరుగుతోంది. మహబూబాబాద్ ఎస్పీ రామనాథ్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఎన్నికల బదిలీల్లో భాగంగా మహబూబాబాద్‌కు వచ్చారు. వీరిలో ఎస్పీ పోస్టు కోసం రాజకీయ ప్రయత్నాలు

మిగతా 7వ పేజీలో..

ఉద్యోగులకు బదిలీలే..

గత అసెంబ్లీ ఎన్నికల ముందు, పార్లమెంట్ ఎన్నికల ముందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీగా బదిలీలు జరిగాయి. ముఖ్యంగా 62మందికి పైగా తహసీల్దార్లు ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాలకు బదిలీపై వెళ్లారు. మరికొందరు భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు కూడా వెళ్లారు. ప్రస్తుతం ఎన్నికల తతంగం పూర్తి కావటంతో సొంత ప్రాంతాలకు బదిలీ కోసం తహసీల్దార్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రెండుమూడు రోజుల్లో తహసీల్దార్ల బదిలీలపై ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నట్టు సమాచారం. అలాగే వైద్య, ఆరోగ్యశాఖలో ఉమ్మడి వరంగల్‌లోని అన్ని జిల్లాలో ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వోలే పని చేస్తున్నారు. వీరిలో చాలా మంది ఏళ్ల తరబడి జిల్లాలోనే పాతుకపోయారన్న చర్చ ఉంది. ఇక వైద్య, ఆరోగ్య శాఖలోనూ భారీగా బదిలీలు ఉండబోతున్నాయని, అలాగే రిజిస్ట్రేషన్ శాఖలో ఏళ్ల తరబడి తిష్టవేసిన అధికారుల జాబితాను అధికారులు సిద్ధం చేశారని, అందులో భాగంగా సబ్‌రిజిస్ట్రార్లకు స్థానచలనం కలగబోతోందన్న చర్చ మొదలైంది. వీటితో పాటు వ్యవసాయ, పంచాయతీరాజ్ తదితర శాఖల్లో బదిలీలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే ఆగస్టు నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ లోపుగానే బదిలీల ప్రక్రియను పూర్తి చేసేలా ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసినట్టు సమాచారం.



చదువుకు పేదరికం అడ్డుకాదు

- ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న రవీందర్‌రావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూన్ 13 : చదువుకు పేదరికం అడ్డుకాదని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మానుకోట పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునేందుకు ధనిక, పేద, స్త్రీ, పురుష అనే తారతమ్యాలు ఉండవని, ప్రతీ ఒక్కరు విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని, వారు పాఠశాలస్థాయి నుంచే విలువలతో కూడిన విద్యనందించాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, ప్రధానోపాధ్యాయుడు రమేష్, మోహన్, రేష్మా, ఉమా, మార్నేని కిరణ్‌కుమార్, గుర్రాల శ్రీను, నాగన్న, పిట్టల వేణు, మురళీ, ప్రతాప్, రాంబాబు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలి

- సీపీఐ, సీపీఎం నేతలు విజయసారథి, ఆకుల రాజు



మానుకోట కోర్టుకు హాజరైన సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ నాయకులు

మహబూబాబాద్ టౌన్, జూన్ 13 : బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం పోరాడితే తమపై కేసులు పెట్టారని, ఉద్యమకారులపై పెట్టిన వాటిని తక్షణమే ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు డిమాండ్ చేశారు. విభజన చట్టం ప్రకారం 2014లో బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని నిర్వహించిన చలో కలెక్టరేట్‌లో పాల్గొన్న వామపక్ష పార్టీల నేతలపై పెట్టిన కేసులో వారు మానుకోట కోర్టులో గురువారం హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై నోరు విప్పలేదని మండి పడ్డారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటే చేయాలని, తద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని చెప్పారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చినకాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి బయ్యారంలో ఉక్కు ఫాక్యరీని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు సమ్మెట రాజమౌళి, నల్లు సుధాకర్‌రెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, వరిపెల్లి వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, సామ పాపయ్య, శ్రీనివాస్, శేఖర్, వీరన్న, మాధవి, పద్మ పాల్గొన్నారు.



సీరోలులో కురుస్తున్న వర్షం



గాలి తీవ్రతకు గార్లలోని శ్రీవేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో విరిగి పడిన ధ్వజస్తంభం

పత్తి మొక్కలకు ప్రాణం పోసిన వర్షం

పలు మండలాల్లో చిరుజల్లులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూన్ 13 : జిల్లాలోని మహబూబాబాద్, మరిపెడ, చిన్నగూడూరు, సీరోలు, దంతాలపల్లి, గార్ల, కురవి, నర్సింహులపేట, పెద్దవంగర మండలాల్లో గురువారం రాత్రి చిరుజల్లులు పడ్డాయి, గత వారం క్రితం కురిసిన వర్షాలు ముఖం చాటేశాయి. మళ్లీ ఎండలు తీవ్రం కావడంతో రైతులు, ప్రజలు పరేషాన్ అయ్యారు. ముందుగా కురిసిన వర్షాలకు జిల్లాలోని వివిధ మండలాల్లో 24 వేల ఎకరాలకు పైగా పత్తి విత్తనాలు నాటగా అవి మొలకెత్తాయి. గత వారం నుంచి వర్షాలు లేకపోవడంతో రైతులు బావి మోటార్లతో నీళ్లు పెట్టుకొని మొక్కలను కాపాడుకుంటూ వచ్చారు. వివిధ మండలాల్లో గాలి దుమారం వీయడం తప్ప వర్షం కురవలేదు. ఆకాశంలో దట్టమైన మబ్బులు చేసి ఉన్నాయి, ఏ క్షణమైన వర్షం పడే అవకాశం ఉంది. జిల్లాలో వాతావరణ చల్లబడడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం మండల తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై ధరణిలో వివిధ స్టేజీల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. వివిధ మాడ్యుల్‌లో ఉన్న పెండింగ్ రిపోర్టులను పరిశీలించి, నివేదికలు అందజేయాలని చెప్పారు. పరిష్కారానికి ఆస్కారం ఉన్న పెండింగ్ సమస్యలను త్వరగా పూర్తి చేయాలని, అదే విధంగా పరిష్కారం కాని వాటి నివేదికలను అందించాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల ద్వారా జారీచేసే సర్టిఫికెట్లను జాప్యం చేయకుండా త్వరగా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, తొర్రూరు ఆర్డీవో నర్సింహారావు పాల్గొన్నారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి..

జిల్లాలో ఈనెల 17న బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, ముస్లీం మత పెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగను ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణ, లైటింగ్, మంచినీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా అధికారులు సుధాకర్, శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్లు రవీందర్, శాంతికుమార్, నరేష్‌రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



బెటాలియన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న సిద్దిఖీ

క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

- టీఎస్ఎస్‌పీ బెటాలియన్స్ రాష్ట్ర డీఐజీ సిద్దిఖీ

సంగెం, జూన్ 13 : టీఎస్ఎస్‌పీ పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని టీఎస్ఎస్‌పీ బెటాలియన్స్ డీఐజీ ఎంఎస్ సిద్దిఖీ అన్నారు. మామునూరు టీఎస్ఎస్‌పీ ఫోర్త్ బెటాలియన్‌లో వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన సందర్శించారు. బెటాలియన్‌లోని వెల్ఫేర్ గ్రూప్, క్యాటర్ మాస్టర్ గ్రూప్, మోటార్ ట్రాన్స్‌పోర్టు గ్రూప్, పోలీస్ పెట్రోల్ పంపు, ట్రైనింగ్ గ్రూప్, బెటాలియన్ యూనిట్ ఆస్పత్రిని పరిశీలించారు. అనంతరం బెటాలియన్ సిబ్బంది నుంచి సిద్దిఖీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీసుల కవాతును వీక్షించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. బెటాలియన్‌లో కమాండెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన పచ్చదనం, పరిశుభ్రతలను ఆయన పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెట్లు కృష్ణప్రసాద్, వీరన్న, శ్రీనివాస్, వేణుగోపాల్‌రెడ్డి, యూనిట్ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ అన్వేషిణి, ఆర్ఐలు శోభన్, పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

- 402 లీటర్ల సారా స్వాధీనం
- 11,100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



నర్సింహులపేట మండలం వంతడపలలో బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : జిల్లా వ్యాప్తంగా పోలీసులు గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించి, 42 కేసులను నమోదు చేసినట్లు ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ తెలిపారు. గురువారం ఎస్పీ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో 402లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోగా, దాని విలువ రూ.1,60,800 ఉంటుందని తెలిపారు. 11,100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. దీని విలువ రూ.11.10 లక్షలు ఉంటుందని వివరించారు. గుడుంబా స్థావరాలకు ఎక్కడ చోటులేదని, ఎవరైనా గుడుంబా తయారీ చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. పటిక, బెల్లం అక్రమ రవాణాపై దృష్టి సారించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గుడుంబా వల్ల జరిగే నష్టాన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే గూడూరు, నెల్లికుదురు, కొత్తగూడ మండలాల్లోనూ దాడులు చేసినట్లు వివరించారు. ఆయా దాడుల్లో మానుకోట టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, రూరల్ ఎస్సై దీపికారెడ్డి, నర్సింహులపేట ఎస్సై సతీష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



అనసూర్య(ఫైల్)

మడికొండ, జూన్ 13: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మడికొండకు చెందిన మహిళ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై రాజబాబు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. హిల్స్ కాలనీకి చెందిన వరికుప్పల అనసూర్య భర్త మల్లేష్ 15 ఏళ్ల కిందట చనిపోయాడు. ఆరోజు నుంచి అనసూర్య తన తల్లిదండ్రుల వద్దనే ఉంటోంది. తరచూ అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. అనారోగ్య సమస్యలు తట్టుకోలేక అనసూర్య బుధవారం ఇల్లు క్లీనింగ్‌కు ఉపయోగించే యాసిడ్ తాగింది. గమనించిన తల్లి యాదమ్మ వెంటనే కుటుంబసభ్యులతో కలిసి ఆమెను ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి సోదరుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కేయూ ఫిజిక్స్ హెడ్‌గా డాక్టర్ మంజుల

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 13: కేయూ భౌతిక శాస్త్రం విభాగాధిపతిగా డాక్టర్ జి.మంజుల గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. సీజే. శ్రీలత నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విభాగపు బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న మంజుల

విద్యుత్ ఫిర్యాదులకు ప్రత్యేక ఫోన్ నెంబర్లు

హనుమకొండ టౌన్, జూన్13: విద్యుత్ సమస్యలు చోటు చేసుకున్నప్పుడు వినియోగదారులు విద్యుత్ శాఖను సంప్రదించేందుకు హనుమకొండ, వరంగల్ డివిజన్ పరిధిలో సెక్షన్‌ల వారీగా ప్రత్యేకంగా ఫోన్‌నెంబర్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డీఈలు జి.సాంబరెడ్డి, శంకేసి మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్‌తో పాటు ఆయా సెక్షన్‌ల ఏఈ నెంబర్ల ను విడుదల చేశామని, విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు ఆయా నెంబర్స్‌ను సంప్రదించాలన్నారు.

వరంగల్ పరిధిలో..

సెక్షన్	ఫ్యూజ్ ఆఫ్ కాల్	ఏఈ నెంబర్
మట్టెవాడ	9491075009	9440811349
పోచమ్మమైదాన్	9491075013	94408811348
దేశాయిపేట	8332989176	9491058647
అరెపల్లి	9491075045	7901628355
ఏజే మిల్స్	9491075008	9440811352
ఫోర్ట్‌రోడ్డు	9494859759	7901628356
స్టేషన్‌రోడ్డు	9493545861	9440811350
గొర్రెకుంట	9491075007	9440811353
శంభునిపేట	9441384231	8333923910
కరీమాబాద్	9493545868	9440811351
మామునూర్	9491075047	9440811355

హనుమకొండ పరిధిలో..

సెక్షన్	ఏఈ ఫోన్ నెంబర్	ఫ్యూజ్ ఆఫ్ కాల్
గోపాల్‌పూర్	9491058646	9491074615
నయీంనగర్	9440811344	9491075001
యాదవనగర్	8333823913	9492461893
నక్కలగుట్ట	9440811346	9491074613
సుబేదారి	9440811347	8331011383
చౌరస్తా	9440811343	9491075002
మచిలీబజార్	9490614531	87002461605
నిట్	9440811345	9491075003
కాజీపేట	8333923912	9491075005
వడ్డెపల్లి	8333923916	9492461801
మడికొండ	9440811354	9491075044
కడిపికొండ	7901624851	------------

బిర్యాని తిని అస్వస్థత

కాజీపేట, జూన్ 13: కాజీపేటలో ఓ హోటల్‌లో కొంతమంది బిర్యాని తిని అస్వస్థతకు గురయ్యారు. స్థానికుల వివరాల ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి కాజీపేటలో కూలీపని చేసేందుకు వచ్చిన ఐదుగురు చౌరస్తాలోని ఓ బిర్యాని సెంటర్‌లో బిర్యాని తిన్నారు. అనంతరం వారికి వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో బిర్యాని తిన్న ఐదుగురు హోటల్‌కు వచ్చి యజమానితో ఘర్షణకు దిగారని తెలిసింది. సదరు హోటల్ యజమాని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో కూలీలు తిరిగి వెళ్లినట్లు సమాచారం. ఈ విషయమై పోలీసులను వివరణ అడగగా తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

వడ్డెపల్లి, జూన్ 13: ప్రభుత్వం మైనారిటీల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మైనారిటీల సంక్షేమ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా (హనుమకొండ) నుంచి అర్హులైన 100 మంది మైనారిటీల అభ్యర్థులకు గ్రూప్-2, గ్రూప్ -3 సర్వీ సెస్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పార్శీయులు ఈ శిక్షణ కోసం అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 22 వరకు దరఖాస్తులను చేసుకోవాలని పేర్కొన్నారు. 45 రోజుల పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఐడీవోసీ కాంప్లెక్స్ సెకండ్ ఫ్లోర్ రూమ్ నంబర్ ఎస్-9లో లేదా సెల్ నంబర్ : 73309 90322లో సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు ఐసెట్ ఫలితాలు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 13: టీజీ ఐసెట్-2024 ఫలితాలను శుక్రవారం విడుదల చేస్తున్నట్లు ఐసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.నర్సింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి చేతుల మీదుగా ఫలితాలను మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ వాకాటి కరుణ, ఉన్నత విద్య కౌన్సిల్ వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ వి.వెంకటరమణ, ప్రొఫెసర్ ఎస్కే. మహమూద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఫలితాలు https://icet.tsche.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

ఐటీఐల్లో ప్రవేశాల గడువు పొడిగింపు

ప్రభుత్వ ప్రైవేటు ఐటీఐల్లో ప్రవేశాల దరఖాస్తుల కోసం గడువును ఈ నెల 14 వరకు పొడిగించినట్లు ప్రభుత్వ బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ జుమ్లానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

ఓపెన్ ఇంటర్, టెన్త్ ఫలితాల వెల్లడి

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితా లు వెల్లడయ్యాయి. ఈ ఫలితాల్లో హనుమకొండ జిల్లాలో టెన్త్ 47.4 శా తం, ఇంటర్ 63.53 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు తెలిపారు.

అలాగే వరంగల్‌లో టెన్త్ 50.78 శాతం, ఇంటర్ 50.26 శాతం, మహబూబాబాద్‌లో టెన్త్‌లో 44.14, ఇంటర్ 44.58, జయశంకర్ భూపాలపల్లిలో టెన్త్ 10.44. ఇంటర్ 47.28, ములుగులో టెన్త్ 67.34, ఇంటర్ 60.82, జనగామ జిల్లాలో టెన్త్ 86.42 శాతం, ఇంటర్‌లో 76.27 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు వారు పేర్కొన్నారు.

బల్దియాలో బదిలీల గుబులు

● ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బంది ● స్థానచలనానికి జాబితా సిద్ధం చేస్తున్న కమిషనర్



వరంగల్ కార్పొరేషన్, జూన్ 13: గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ (బల్దియా)లో బదిలీల గుబులు షురువైంది. భారత ఎన్నికల సంఘం ఈ నెల 5న ఎన్నికల కోడ్ ఎత్తేయడంతో బల్దియాలో బదిలీలకు రంగం సిద్ధమైంది. ప్రధానంగా టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, శానిటేషన్, ట్యాక్సీ విభాగం, అకౌంట్స్, పరిపాలనా విభాగం, హార్టికల్చర్ వింగ్‌లలో పని చేస్తున్న ఉద్యోగులకు బదిలీలు తప్పదనే వాదనలు వినిపిస్తున్నారు. ముఖ్యంగా చాలా రోజులుగా వివిధ విభాగాల్లో పాతుకుపోయిన వింగ్ అధికారులు, కిందిస్థాయి ఉద్యోగులకు స్థానచలనం కల్పించే యోచనలో బల్దియా ఉన్నతాధికారులు ఉన్నారు. గ్రేటర్ వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు కాజీపేట, కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాల్లో పనే చేసే సిబ్బందికి కూడా బదిలీలు జరుగుతుండడంతో అంతర్మథనం చెందుతున్నారు.

జాబితా సిద్ధం

బల్దియాలో మూడేళ్లకు మించి పనిచేస్తున్న వారితో పాటు ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లి తిరిగి డిప్యూటేషన్‌పై వచ్చి పని చేస్తున్న వారిని గుర్తించిన కమిషనర్, పాలక మండలి సభ్యులు బదిలీ చేయాలని ఆలోచన చేస్తున్నారు. ఈ మేరకు జాబితా సిద్ధం చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. బల్దియాలో పని చేస్తున్న కొందరు అధికారులు ఉద్యోగంలో చేరిన ఆది నుంచి ప్రస్తుతం ఉన్నత స్థాయి అధికారి హోదా వరకు ఇక్కడే పని చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగంలో కొందరు సిబ్బంది చాలా కాలంగా బదిలీ అయినా వెళ్లకుండా ఇక్కడే భీష్మించుకు కూర్చున్నారు. కొందరు ఆర్ఐలు, బీఐలు, శానిటరీ సూపర్‌వైజర్లు, ఎస్ఐలు, సూపరింటెండెంట్లు, క్లర్కులు ఆయా శాఖను పట్టుకుని విడవకుండా పాతుకుపోయారు. అయితే కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి పాతుకుపోయిన వారి జాబితా తెప్పించుకున్నట్టు తెలిసింది. కొన్ని విభాగాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీసీలను సైతం గుర్తించి బదిలీ చేసే ప్రక్షాళన దిశలో కమిషనర్ అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది.

ఇంజనీరింగ్ విభాగంలో..

ఇంజనీరింగ్ విభాగంలో ఏడుగురు ఏఈలు ఉద్యోగంలో చేరి 7 ఏళ్లు గడుస్తున్నా వారికి బదిలీలు లేవు. అంతే కాకుండా డీబీ, ఐటీ సెక్షన్‌లో 14 యేండ్లుగా కొందరికి బదిలీలు లేవు. అంతే కాకుండా టౌన్‌ప్లానింగ్‌లో కొందరు టీపీబీవోలు, ఏసీపీలు, ఆర్ఐలు, చైన్‌మెన్లకు బదిలీలు అనే మాటే ఎరగరు. ఇలాంటి అధికారును బదిలీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

బదిలీలకు రంగం సిద్ధం!

(5వ పేజీ తరువాయి)

జోరుగా సాగుతున్నాయి. హనుమకొండ కలెక్టర్‌పై పెద్దగా ఆరోపణలు లేకపోయినా ప్రజల్లోకి పెద్దగా వెళ్లటం లేదన్న అభిప్రాయాలున్నాయి. ప్రజాక్షేత్రంలోకి వెళ్లకపోవటంతో క్షేత్రస్థాయిలో జరిగే విషయాలు తెలియటం లేదనే చర్చ జరుగుతోంది. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్యకు పార్లమెంట్ ఎన్నికల్లో చురుకుగా పని చేశారనే అభిప్రాయం ప్రభుత్వ వర్గాల్లో ఉన్నట్టు సమాచారం. ఈసారి బదిలీల్లో వరంగల్ కలెక్టర్‌కు అవకాశం ఉండకపోవచ్చునని, ఒకవేళ బదిలీ చేస్తే కీలక శాఖకు పంపిస్తారనే చర్చ జరుగుతోంది. అలాగే వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా కూడా ఎన్నికల బదిలీల్లో భాగంగానే గతేడాది అక్టోబరులో వరంగల్‌కు బదిలీపై వచ్చారు. అయితే అంబర్ కిషోర్‌కు ముందు పని చేసిన ప్రస్తుత ఐజీ రంగనాథ్‌ను మళ్లీ వరంగల్ సీపీగా తీసుకొచ్చేందుకు కాంగ్రెస్‌లోని ఓ వర్గం నేతలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఓ మంత్రి కూడా ఈ మేరకు హామీ ఇచ్చారని, దీంతో మరోసారి రంగనాథ్ వరంగల్ సీపీ పోస్టింగ్ ఇస్తే అంబర్ కిషోర్‌ఝాకు బదిలీ తప్పకపోవచ్చన్న చర్చ జరుగుతోంది.

సీఐ రాసలీలలు బట్టబయలు!

మహిళతో ఉన్నట్లు ఆధారాలు లభ్యం

ఏడుగురిని అదుపులోకి తీసుకుని విచారణ

సీసీ ఫుటేజీలు సహా సీపీకి నివేదిక అందజేత



వరంగల్ క్రైం, జూన్ 13: రెండు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్రాంచ్ (ఎస్ఐబీ)కి చెందిన ఓ సీఐ మద్యం తాగి ఓ మహిళను తానున్న చోటుకు పిలిపించుకుని రాసలీలలకు పాల్పడిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై పూర్తివివరాలు వెలుగులోకి రాకపోయినప్పటికీ.. సదరు సీఐ ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక దశలో రైడింగ్‌కు వచ్చిన ఎస్ఐ రాజ్‌కుమార్‌తో సదరు సీఐ వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. 'నేను ఒక సీఐని.. అని ఎలా రైడింగ్ చేస్తారు..' అని దబాయించినట్లు తెలిసింది. అయితే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన ఎస్ఐ రాజ్‌కుమార్.. సీఐతో పాటు మరో ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహించారు. సీసీ కెమెరాల ఫుటేజీ సేకరణతో పాటు భవనంలో పనిచేసే వారిని విచారణ చేసి పక్కాగా ఓ నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందించారు.

అసలేం జరిగింది?

సదరు ఎస్ఐబీ సీఐ మంగళవారం ముగ్గురు స్నేహితులతో కలిసి కేయూ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతగట్టు ప్రాంతంలో కల్లు తాగాడు. ఆ తర్వాత హనుమకొండకు వచ్చి మద్యం తీసుకుని, ఒక మహిళను తీసుకుని చింతగట్టు క్యాంపు సమీపంలోని ఒక భవనంలోకి వచ్చాడు. ముగ్గురు స్నేహితులను ఒక రూములో ఉంచి.. మరో రూములో సీఐ ఆ మహిళతో ఉన్నాడని సమాచారం. ఈ భవనంలో సీఐ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో కేయూ ఎస్ఐ రాజ్‌కుమార్ అక్కడికి వెళ్లాడు. అప్పటికే పోలీసులు వస్తున్నట్టు సమాచారం రావడంతో సదరు మహిళను అక్కడి నుంచి తప్పించిన సీఐ.. ఎస్ఐతో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. దీంతో అదనపు సిబ్బందిని పిలువపించుకున్న ఎస్ఐ రాజ్‌కుమార్.. సీఐతో పాటు అతడి ముగ్గురు స్నేహితులు, మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారని, ఆ భవనం సీసీ ఫుటేజీని సేకరించి పక్కా ఆధారాలతో నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందించినట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగా సదరు సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలిసింది. తప్పు చేయడమే కాకుండా విధినిర్వహణలో ఉన్న ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించడం, సీసీ ఫుటేజీని కూడా మాయం చేసేందుకు ప్రయత్నం చేశాడన్న ఆరోపణల నేపథ్యంలో ఆ సీఐపై వేటు పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తంగా సీఐ రాసలీల బాగోతం పోలీస్‌శాఖలో హాట్ టాపిక్‌గా మారగా.. ఈ విషయమై ఎస్ఐ రాజ్‌కుమార్‌ను వివరణ కోరగా.. సీఐపై విచారణ జరిపి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

బస్సుల్లో నకిలీ పాస్‌లు

● ఫొటో ఒకరిది.. ప్రయాణం ఒకరు..

● పట్టించుకోని ఉన్నతాధికారులు

బాలసముద్రం, జూన్ 13: వరంగల్ ఆర్టీసీ రీజినల్ పరిధిలో బస్సుల్లో నకిలీ పాస్‌లతో కొందరు ప్రయాణం చేస్తున్నారు. నకిలీ బస్‌పాస్‌లతో బస్సు ప్రయాణం చేస్తూ కండక్టర్లకు పట్టుబడుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు చెప్పినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కొందరు కండక్టర్లు వాపోతున్నారు. దివ్యాంగుల సదరన్ సర్టిఫికెట్ ద్వారా ఆర్టీసీ బస్‌పాస్ సెక్షన్‌లో కొందరు ఇష్టారీతిన పాసులు జారీచేయడంతో పాస్‌లను కొందరు బయటి వ్యక్తులకు అమ్ముకుంటున్నట్లు తేటతెల్లమవుతోంది. నిలదీసిన కండక్టర్లను నకిలీ పాస్‌లు ఉన్నవారు దాడికి పాల్పడుతున్నట్లు కండక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల కిందట హనుమకొండ నుంచి భూపాలపల్లికి ఒకవ్యక్తి నకిలీ బస్‌పాస్‌తో ప్రయాణం చేస్తుండగా కండక్టర్ పరిశీలించగా ఫొటో ఒకరిది, పేరు ఒకరిది ఉండడంతో అవాక్కయ్యాడు. ఈ నకిలీ బస్ పాస్‌ల వ్యవహారంపై ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు విచారణ జరిపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

18న నిట్‌లో జేఈఈ ప్రవేశాలపై అవగాహన కార్యక్రమం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 13: వరంగల్ నిట్‌లో ఈ నెల 18న జేఈఈ ప్రవేశాలపై ఓపెన్ హౌస్ పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి గురువారం ప్రకటనలో తెలిపారు. నిట్ క్యాంపస్‌లోని అంబేద్కర్ లర్నింగ్ సెంటర్‌లో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఈఈ ప్రవేశాలకు సంబంధించి అంశాలపై నిష్ణాతులైన ప్రొఫెసర్లు వివరిస్తారని, అలాగే నిట్‌కు సంబంధించిన విశిష్టతను ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జేఈఈలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కేంద్రమంత్రులను కలిసిన అరూరి రమేశ్



కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేశ్

హనుమకొండ టౌన్, జూన్13: కేంద్ర బొగ్గు గనులు, హోంశాఖ సహాయ మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన గంగారపు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను గురువారం ఢిల్లీలో మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు అరూరి రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రమేశ్ వెంట బీజేపీ నాయకులు చందుపట్ల కీర్తిరెడ్డి, సత్యపాల్‌రెడ్డి ఉన్నారు.

సాగు సంరంభం.. ఆరంభం



ఓ వైపు నైరుతిరుతుపవనాల ఆశాజనకంగా ఉండటంతో అడపాదడపా వర్షాలు పడుతున్నాయి. దీంతో రైతులు సాగు పనులను ముమ్మరం చేశారు. మెట్ట పంటలు వేసే రైతులు భూములను దున్ని సాగు సంరంభాన్ని ప్రారంభించారు. పత్తి రైతులైతే విత్తనాలు కూడా వేస్తున్నారు. ఈ ఏడాది వానలు సమృద్ధిగా పడి పంటలు అధిక దిగుబడులు వచ్చి తమ కష్టాలు తీరతాయన్న కోటి ఆశలతో వానాకాలం వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గురువారం ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాల్లో రైతులు ఇలా సాగుపనుల్లో బిజీబిజీగా కనిపించారు.

ఫొటో : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హనుమకొండ

మార్నేని సన్మానించిన డీసీసీ బ్యాంకుల చైర్మన్లు

హనుమకొండ సిటీ, జూన్ 12: తెలంగాణ రాష్ట్ర కో-ఆప రేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మార్నేని రవీందర్ రావును తెలంగాణలోని డీసీసీ బ్యాంక్‌ల చైర్మన్లు సన్మానించారు. గురువారం సాయంత్రం హనుమకొండ నక్కలగుట్టలోని డీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో మార్నేనికి అభినందనలు తెలియచేస్తూ పూలమాలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీయం చంద్రశేఖర్, వరంగల్ డీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎం.డి. నజీర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నాబార్డ్ సీజీఎంను కలిసిన మార్నేని

హైదరాబాద్ నాబార్డ్ ఆఫీసులో సీజీఎం చింతల సుశీ లను టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తెయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. చైర్మన్ గా నియమితులైన సందర్భంగా మార్నేనిని సీజీఎం సుశీల అభినందించారు.



మార్నేని రవీందర్‌రావును సన్మానిస్తున్న డీసీసీ బ్యాంక్ చైర్మన్లు

యువకుడి అదృశ్యం



వరుణ్‌కుమార్ (ఫైల్)

హసన్‌పర్తి, జూన్ 13: మండలంలోని సీతంపేటకు చెందిన యువకుడు అదృశ్యమయ్యాడు. హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజీ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సీతంపేటకు చెందిన గడ్డం రాధమ్మ కుమారుడు గడ్డం సదానందం, కోడలు స్వరూప కొన్నేళ్ల కిందట మరణించారు. వీరి కుమారుడు గడ్డం వరుణ్‌కుమార్ (25) తన నానమ్మ గడ్డం రాధమ్మ దగ్గర ఉంటున్నాడు. వరుణ్‌కుమార్ ఈనెల 5న హైదరాబాద్‌లో పని ఉన్నదని, తన స్నేహితుడిని కలవడానికి వెళుతున్నాని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి ఫోన్ స్విచ్‌ఆఫ్ వస్తోంది. వారి బంధుల ఇంట్లో, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ తెలియడంలేదు. దీంతో గురువారం రాత్రి హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో గడ్డం రాధమ్మ ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గడ్డం వరుణ్‌కుమార్ ఆచూకీ తెలిసిన వారు 87126 85124 నంబర్‌లో తెలపాలని కోరారు.

కుంగ్‌ఫూలో అడ్లూరు బ్రదర్స్‌కు పతకాలు



అడ్లూరు బ్రదర్స్‌ను అభినందిస్తున్న దృశ్యం

హనుమకొండ,జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో జరిగిన నేషనల్ కరాటే కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్-2024 పోటీల్లో కాజీపేటలోని సెయింట్ గ్యాబ్రియల్స్ హైస్కూల్ విద్యార్థులు అడ్లూరు సుధామ భరద్వాజ్, అడ్లూరు సుధాంశ భరద్వాజ్ బంగారు పతకాలను సాధించినట్లు బ్లాక్‌బెల్ట్ మాస్టర్ విజేందర్ తెలిపారు. ఈ పోటీల్లో సుధామ భరద్వాజ్‌కు 2, సుధాంశ భరద్వాజ్‌కు ఒక పతకం లభించింది. ఈ ఇద్దరిని హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోని, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ శివారెడ్డి, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు. ఏడోతరగతి చదువుతున్న సుధామ భరద్వాజ్ కుంగ్ ఫూలో పలు కుంగ్ ఫూ పోటీల్లో ఇప్పటివరకు 11 పకతాలను సాధించారు. 4వ తరగతి చదువుతున్న ఈయన తమ్ముడు సుధాంశ భరద్వాజ్ రెండు పతకాలను గెలుచుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైన ప్రముఖ రిటైర్డ్ మ్యాథ్స్ లెక్చరర్, గణిత అష్టావధాని డాక్టర్ అడ్లూరు నరసింహమూర్తి మనుమలే ఈ అడ్లూరు బ్రదర్స్.

ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాలకు వేలం

● రూ.10.44 లక్షల ఆదాయం



వేలంలో పాల్గొన్న జిల్లా అధికారి కిరణ్

గూడూరు, జూన్ 13 : గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో గతంలో పట్టుబడిన వాహనాలకు గురువారం జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. 29 వాహనాలకు వేలం నిర్వహించగా అమ్మకం ద్వారా రూ.8.88 లక్షలు, జీఎస్‌టీ ద్వారా రూ.1.56 లక్షలు వెరసి రూ.10.44లక్షల ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ వేలంలో గూడూరు, నర్సంపేట, భూపాలపల్లి, మహబూబాబాద్, హన్మకొండ ప్రాంతాలకు చెందిన 120 మంది పాల్గొన్నట్లు జిల్లా అధికారి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఎన్.భిక్షపతి, ఎస్ఐ ఎస్.రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వినూత్న స్వాగతం

కేసముద్రం, జూన్ 13 : కేసముద్రం స్టేషన్‌లోని ఎస్వీవీ పాఠశాలలో గురువారం తొలిరోజు విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం వినూత్న రీతిలో స్వాగతం పలికారు. పాఠశాలకు వస్తున్న చిన్నారి విద్యార్థులకు బెలూన్లు, పూలు చల్లుతూ ఆహ్వానించడంతో చిన్నారు సంతోషించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రాందాస్, డీన్ సుధాకర్, వెంకట్‌రెడ్డి, రాజేష్, కుమార్, రమేష్, సుమన్ పాల్గొన్నారు.

కీడు సోకిందని వనభోజనాలకు



నడివాడలో కీడు సోకిందని వనభోజనాలకు వెళ్లిన గ్రామస్థులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 13 : మండలంలోని నడివాడ గ్రామంలో ఇటీవల కాలంలో వరుస మరణాలు, రహదారి ప్రమాదాలు జరగడంతో గురువారం గ్రామానికి కీడు సోకిందని గ్రామస్థులంతా ఊరి విడిచి వనభోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రమేష్, గుట్టయ్య, కవిత మాట్లాడుతూ వరుస మరణాలు, ప్రమాదాలు సంభవించడంతో కీడుసోకిందని ఉదయాన్నే గ్రామాన్ని విడిచి వారి వారి వ్యయసాయ క్షేత్రాల్లోకి వనభోజనాలకు వెళ్లినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా పండాలని వనదేవతలకు పూజలు చేసినట్లు పేర్కొన్నారు.

'తప్పుడు పత్రాలతో ఉద్యోగం పొందిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి'

గూడూరు, జూన్ 13 : మండలంలోని ఓ గురుకుల పాఠశాలలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పీఈటీ ఉద్యోగం పొందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య డిమాండ్ చేశారు. బ్రాహ్మణపల్లిలో గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. సరైన విద్యార్హత, వయస్సు ధ్రువీకరణపత్రాలు లేకుండా ఉద్యోగం పొంది 13 ఏళ్లుగా పీఈటీగా పనిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు బత్తుల రామన్న, పూనెం యాకయ్య, ఈసం గణేష్, పూనెం మునేందర్, చిన్నవీరస్వామి, సురేష్, లోకేష్, రాజు, ఆగబోయిన చంద్రం, సాయి, వరుణ్ పాల్గొన్నారు.

పీజీఎల్ సెట్‌లో రస్విత 22వ ర్యాంకు



కేసముద్రం, జూన్ 13 : కేసముద్రం స్టేషన్‌కు చెందిన పెరుమాండ్ల రమేష్, మాధవి దంపతుల కుమార్తె రస్వితకు గురువారం సాయంత్రం విడుదల చేసిన ఎల్ఎల్ఎం ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఎల్‌సెట్-2024లో రాష్ట్రస్థాయిలో 22వ ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. 2019లో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ (ఎల్ఎల్‌బీ) ప్రవేశ పరీక్షల్లో రస్విత రాష్ట్రస్థాయిలో 34వ ర్యాంకు సాధించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కోర్సును పూర్తి చేశారు. తాజాగా ఎల్ఎల్ఎం ప్రవేశం కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో పలువురు ఆమెను అభినందించారు.

పునాదులకే పరిమితమైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

● గూడులేక ఇబ్బంది పడుతున్న పూనుగొండ్ల గిరిజనులు

● నిధుల్లేక ముందుకు సాగని నిర్మాణాలు

గంగారం, జూన్ 13 : మండలంలోని పూనుగొండ్లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పునాదులకే పరిమితమైంది. పాలకుల పట్టింపులేని తనం, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ముందుకుసాగడం లేదు. పనులకు నిధులు లేక పునాదుల వరకే నిర్మాణం జరిగి, నిలిచిపోయాయి.

గంగారం మండలం 2014లో కొత్తగూడలో ఉమ్మడి మండలంగా ఉండేది. ఎన్నికల ముందు మే నెలలో పూనుగొండ్లలో విద్యుతాఘాతంతో జరిగిన అగ్ని ప్రమాదంలో పూనుగొండ్లకు చెందిన పెనక సరిత, సమ్మక్క, స్వరూప, సత్తక్క, లచ్చక్క, పెనక యాకబాబు, గుమ్మడి ఎల్లక్కల ఇళ్లు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయి గిరిజనులు కట్టుబట్టలతో మిగిలారు. అందరూ నిరుపేదలు కావడంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన సంక్షేమ శాఖమంత్రి చందులాల్ డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేశారు. కానీ, వాటిని పూర్తి చేయడానికి నిధులు కేటాయించలేదు. ఈ క్రమంలో 2016 అక్టోబరులో గంగారం మండలంగా ఏర్పడింది. అయినా గిరిజనుల ఇళ్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూపాయి ఇవ్వలేదు. నాటి నుంచి నేటి వరకు గిరిజనులు డబుల్‌బెడ్ రూమ్‌లు కావాలంటూ పోరాటాలు చేస్తున్నా.. వారిని పట్టించుకునే వారే కరువయ్యారు. రెండోసారి వచ్చిన ఎన్నికలకు కూడా నేతలు గిరిజనుల ఇళ్లు ఎన్నికల వాగ్దానాలకే పరిమితమయ్యాయే తప్ప, వారికి గూడు దక్కలేదు. కొత్తగూడ మండలానికి మంజూరైన 37 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిధుల నుంచి పది లక్షల రూపాయలను పూనుగొండ్ల గిరిజన గృహాల నిర్మాణానికి 2018లో కేటాయించారు. ఈ బాధ్యతలను ఏటూరునాగారం ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులకు అప్పగించారు. ఐటీడీఏ ఏఈ పూనుగొండ్లలో గిరిజనుల ఇళ్లు పునాదుల వరకు కట్టించారు. అదనపు నిధులు రాకపోవటంతో నిర్మాణం పనులు ఆగిపోయాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలిచిన సీతక్క గిరిజనుల తరుపున పోరాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గంగారం మండల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోగా, పూనుగొండ్ల గిరిజనుల ఇళ్లు పునాదులకే పరిమితమైయ్యాయి.



పూనుగొండ్లలో పునాదులకే పరిమితమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

మంత్రి సీతక్కపైనే ఆశలు..

అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన పూనుగొండ్ల ఆదివాసీలకు మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి, నిర్మించి ఇస్తుందనే ఆశతో ఉన్నారు. పదేళ్లుగా బాధితులు తమ బంధువుల ఇళ్లల్లో తలదాచుకుంటున్నారు. ఎన్నికల సమయంలో వచ్చిన సీతక్క వారి బాధలను చూసి, చలించిపోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వారి ఆశలన్నీ సీతక్కపైనే ఉన్నాయి.

ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు.. రవి ఏఈ, ఐటీడీఏ

ఈ విషయమై ఐటీడీఏ ఏఈ రవిని వివరణ కోరగా.. పూనుగొండ్లలో ఏడు అగ్నిబాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరయ్యాయి. కానీ, అనాటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. దీంతో కొత్తగూడ మండలానికి మంజూరైన 37 ఇళ్ల నిధుల నుంచి రూ.10 లక్షలు వెచ్చించి ఏడు ఇళ్లకు పునాదుల వరకు నిర్మాణం చేశాం. ఆ తర్వాత సర్కారు నుంచి నిధులురాకపోగా, ఆ స్కీమ్ రద్దు కావటంతో నిర్మాణం నిలిచిపోయింది.

మా బతుకులు మారటంలేదు.. - పెనక సరిత, పూనుగొండ్ల

అగ్ని ప్రమాదంలో మా ఇళ్లుకాలి సర్వం కోల్పోయినం. నిలువ నీడలేక బంధువుల ఇళ్లలో తలదాచు కుంటున్నం. గత ప్రభుత్వ హయాంలో నాయకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగితిరిగి అలసిపోయినం. పునాదులు కట్టిండ్రు వదిలేసింద్రు. ప్రభుత్వాలు మారుతున్నయ్.. కానీ, మా బతుతకులు మారటం లేదు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు నిర్మించి, ఇవ్వాలి.

బయో మైనింగ్‌తో సేంద్రియ ఎరువు తయారీ

● మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి



మానుకోటలోని డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేసి సేంద్రియ ఎరువు తయారీ ప్రక్రియను పరిశీలిస్తున్న రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, జూన్ 13 : మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ పట్టణం తరహాలోనే మానుకోటలో బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధిచేసి, సేంద్రీయ ఎరువును తయారీ చేయనున్నట్లు మానుకోట మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 26వ వార్డు పరిధిలోని డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన బయోమైనింగ్ ద్వారాచెత్తను శుద్ధిచేసి సేంద్రీయ ఎరువు తయారీ ప్రక్రియను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధిచేసి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి తద్వారా వచ్చిన దానిని సిమెంట్ పరిశ్రమలకు పంపించడం జరుగుతుందని చెప్పారు. చివరగా వచ్చే సేంద్రీయ ఎరువును నాన్‌ఫుడ్ మొక్కలకు ఎరువుగా ఉపయోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డులో ఉన్నచెత్తను కొద్ది రోజుల్లో శుద్ధి చేయడం పూర్తవుతుందని, ఆ తర్వాత పట్టణం నుంచి వచ్చేచెత్తను ఏరోజుకా రోజు శుద్ధి చేస్తామన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడా పడితే అక్కడ వేయకుండా తడి,పొడి చెత్తను వేరు చేసి మునిసిపల్ వాహనాల్లో వేయాలని కోరారు. స్వచ్ఛ మానుకోటగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం 11వ వార్డు పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు వద్ద డ్రైనేజీని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ డౌలగర్ స్వాతి శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో అక్రమాలపై రైతుల ఫిర్యాదు

కేసముద్రం, జూన్ 13 : కేసముద్రం విలేజిలోని పీతిరి వాగు నుంచి ముత్యాలమ్మ గుడి వరకు మట్టి రోడ్డు పనుల్లో అక్రమాలు జరిగాయని గ్రామానికి చెందిన రైతులు కాటం రాంరెడ్డి, లెక్కల సత్తిరెడ్డి, పొదిల కొమురారెడ్డి, పుచ్చకాయల నాగిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్‌తో పాటు 15 మంది రైతులు అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ రోడ్డు పనులను తాజామాజీ సర్పంచ్ గ్రామపంచాయతీ నిధులతో చేసినట్లుగా రూ.4.17లక్షల బిల్లులను తీసుకున్నట్లు రైతులు ఆరోపించారు.

ఈ మేరకు గతంలో రైతులు చేసిన ఫిర్యాదుతో విచారణకు వచ్చిన ఎంపీవో ప్రసాదరావుకు 15 మంది రైతులు లిఖితపూర్వకంగా వాగ్మూలం ఇచ్చారు. ఈ రోడ్డు పనులను రైతులు చందాలు పోగు చేసుకొని నిర్మించినట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని నిధులను రికవరీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

'పరీక్ష పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న సీఐటీయూ నేతలు, ఆశా వర్కర్లు

మహబూబాబాద్ టౌన్, జూన్ 13 : అనేక సంవత్సరాలుగా ప్రజలకు వైద్యసేవలందిస్తూ అనుభవాన్ని గడించిన ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా పరీక్ష పెట్టాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. సదరు డిమాండ్‌తో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ అనుబంధ ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ...గత 33 సంవత్సరాలుగా ఆశా వర్కర్లు పని చేస్తున్నారని ఇప్పటి వరకు ప్రభుత్వం వారికి అనేక శిక్షణలు కూడ ఇచ్చారని చెప్పారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పాటు ప్రజలందరికి క్షేత్రస్థాయిలో ఆరోగ్యసేవలందిస్తున్నారని వివరించారు. కరోనా నియంత్రణలో ఆశా వర్కర్ల పాత్ర కీలకమని తెలిపారు. ఇంత అనుభవం ఉన్న ఆశా వర్కర్లకు మళ్లీ పరీక్ష పెట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోతుగంటి మల్లయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, ఆశా వర్కర్లు ఉపేంద్ర, సుజిత, కాలేశ్వరీ, ఆసియా, సునిత, రమ, నిర్మల, జ్యోతి, సంధ్య, పుష్ప, ప్రమీల, రమణ పాల్గొన్నారు.

'మునిసిపల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి'



మునిసిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న సీపీఐ కౌన్సిలర్లు

మహబూబాబాద్ టౌన్, జూన్ 13 : మహబూబాబాద్ మునిసిపాలిటీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వచ్చిన నిధులు, ఇచ్చిన జీవోలు, చేపట్టిన పనులు, చెల్లించిన నిధులకు సంబంధించి సమగ్రంగా చర్చించేందుకు మునిసిపల్ పాలకమండలి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి, వార్డు కౌన్సిలర్ బి.నీరజ కోరారు. ఈ మేరకు మానుకోట మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీందర్‌కు గురువారం వినతి పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజూరైన అభివృద్ధి పనులన్ని పూర్తి అయ్యాయా లేక ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయా, నిధులు ఏమైనా మిగిలి ఉన్నాయా అనే అంశాలపై చర్చించేందుకు మునిసిపాలిటీ ప్రత్యేక జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు.

గాయపడిన మాజీ సర్పంచ్ మృతి



గుగులోత్ వెంకన్న (ఫైల్)

కేసముద్రం, జూన్ 13 : మండలంలోని సబ్ స్టేషన్ తండా తాజామాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న (38) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. తండావాసులు తెలిపిన ప్రకారం. ఈనెల 7న పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద లారీ ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇదే తండాకు చెందిన గుగులోత్ వీరన్న (50) అక్కడికక్కడే మృతి చెందగా, గుగులోత్ వెంకన్న తీవ్రంగా గాయపడిన విషయం విధితమే. అదే రోజు ఆయనను మహబూ బాబాద్‌కు, అక్కన్నుంచి వరంగల్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయిస్తు న్నారు. అంతర్గతంగా తీవ్రగాయాలు కావడంతో చికిత్సపొందుతూ వెంకన్న మధ్యా హ్నం మృతి చెందాడు. మృతుడికి భార్య కల్యాణి, కూతురు, కుమారుడు ఉన్నారు. సబ్‌స్టేషన్‌తండాకు తొలి సర్పంచ్‌గా కాంగ్రెస్ నుంచి పోటీచేసి గెలిచిన వెంకన్న తన పదవీకాలంలో తండా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారు. తన పదవీకాలంలో పార్టీ మారాలని ఐదేళ్లకాలంలో ఎన్నోఒత్తిళ్లు వచ్చినప్పటికీ కాంగ్రెస్‌లోనే కొనసాగారు. వెంకన్న మృతితో కాంగ్రెస్ పార్టీలో, తండాలో విషాదం నెలకొంది. వరంగల్ ఎంజీఎంలో వెంకన్న మృతదేహానికి పోస్టుమార్టం చేసి రాత్రి తండాకు తరలించారు.

కుళ్లిన కోడిగుడ్ల పంపిణీపై ఐసీడీఎస్ సూపర్ వైజర్ విచారణ

గంగారం, జూన్ 13 : కోమట్లగూడెం ఐసీడీఎస్ కేంద్రంలో కుళ్లిన కోడి గుడ్లు పంపిణీపై గంగారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ రామలక్ష్మీ గురువారం విచారణ చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో 'అంగన్‌వాడీ కేంద్రంలో పాడైపోయిన కోడిగుడ్ల పంపిణీ' అనే కథనంపై విచారణ చేపట్టారు. కోమట్లగూడెం ఐసీడీఎస్ సెంటర్ అపరిశుభ్రంగా ఉండటంపై మండిపడ్డారు. సెంటర్‌లో స్టాకు రికార్డులను పరిశీలించారు. పాడైన కోడిగుడ్లు తీసుకున్న బాధితులను పిలింపించి వారితో మాట్లాడారు. వారు చెప్పిన వివరాల ప్రకారం పాడైన కోడిగుడ్లు పంపిణీ చేసిన టీచర్ జ్యోతికి మెమో ఇచ్చారు. కాగా, శుక్రవారం గంగారం రైతు వేదికలో గూడూరు సీడీపీవో సమక్షంలో జరిగే విచారణకు బాధితులతో పాటు ఐసీడీఎస్ టీచర్ హాజరు కావాలని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

మాదకద్రవ్యాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● బయ్యారం సీఐ రవికుమార్

గార్ల, జూన్ 13 : ప్రభుత్వ నిషేధిత మాదక ద్రవ్యాలు విక్రయిస్తే కఠన చర్యలు తీసుకుంటామని బయ్యారం సీఐ రవికుమార్ హెచ్చరించారు. గార్ల పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం గతరాత్రి గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన లిల్లీ మానిక్ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న మూడు ట్రాలీ బ్యాగుల్లోని 58 కిలోల గంజాయిని మీడియా సమావేశంలో చూపించారు. గంజాయిని పట్టుకున్న గార్ల ఎస్సై, సిబ్బందిని ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, మానుకోట డీఎస్పీ తిరుపతి రావు అభినందించారు. ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్, సిబ్బంది బాలకృష్ణ, మంగీలాల్, శ్రీను, రాము, కిషన్ పాల్గొన్నారు. అనంతరం నిందితురాలు లిల్లీ మాలిక్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

'ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి'

కురవి, జూన్ 13 : ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవిలో సీపీఐ నియోజకర్గ కార్యాలయంలో గురువారం జరిగినసమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ మండల కార్యదర్శి కర్నం రాజన్న, పోగుల శ్రీనివాస్, వీరన్న, సత్యనారాయణ, పద్మావతి, నాగమణి, మల్లమ్మ, రుక్మిణి, రజిత, మంగమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ' అమలుపై సర్వే

కొత్తగూడ, జూన్ 13 : రాష్ట్రప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ అమలుపై ఇంటింటి సర్వేను కొత్తగూడ మండలంలో గురువారం చేపట్టారు. ఇంట్లో ఎంతమంది ఉంటున్నారు, రోజు ఎన్నిలీటర్ల నీరు వస్తున్నాయి, రోజు నీరు సరఫరా చేస్తున్నారా? అని గ్రామస్తుల నుంచి వివరాలు తెలుకున్నారు. మిషన్ భగీరథ కనెక్షన్ ఉందా! లేదా? అని తెలుసుకున్నారు. సర్వే వివరాలను ఉన్నతాధికారులకు అందజేయనున్నారు.

అనాథ బాలికకు ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయం



మానసకు రూ.20వేలు అందిస్తున్న తహసీల్దార్ సునిల్‌రెడ్డి

కురవి, జూన్ 13 : కురవిలో తల్లి మరణించి అనాథకు మారిన మానసకు నర్సంపేటకు చెందిన ఎన్ఆర్ఐ కోలా శ్రీనివాస్‌గౌడ్ రూ.20వేల ఆర్థికసహాయం అందిచారు. తన స్నేహితుడు కురవి గ్రామ కార్యదర్శి దివాకర్ ద్వారా విషయం తెలుసుకున్న శ్రీనివాస్‌గౌడ్ మానసకు అందించాల్సిందిగా గ్రామకార్యదర్శి దివాకర్‌కు రూ.20వేలు పంపించారు. గురువారం కురవి తహసిల్దార్ సునిల్‌రెడ్డి, ఎంపీడీవో వీరబాబు చేతులమీదుగా మానసకు నగదును అందిచారు. ఈవో దివాకర్, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీరు సీసాలో ఫంగస్

కొత్తగూడ, జూన్ 13 : బీరు సీసాలో ఫంగస్ (బూజు) వచ్చిన సంఘటన కొత్తగూడ మండలంలో జరిగింది. మండలంలోని ఓటాయి గ్రామానికి చెందిన కొందరు యువకులు పొగుళ్లపల్లిలోని ఓబెల్ట్ షాపులో బీరు కొనుగోలు చేశారు. అందులో బూజు ఉండటంను గమనించిన యువకులు మండల కేంద్రంలోని వైన్‌షాపు వద్దకు వచ్చి ఆందోళన చేశారు. ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

'విద్య హెర్బ్స్ కంపెనీని మూసి వేయాలి'

మరిపెడ, జూన్ 13 : మునిసిపల్ పరిధిలోని విద్య హెర్బ్స్ కంపెనీని మూసి వేయాలని డిమాండ్ చేస్తూ మరిపెడ గ్రామస్థులు గురువారం స్థానిక మునిసిపల్ ఆఫీస్ ఎదుటు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ వెంకటస్వామి, డిప్యూటీ తహసీల్దార్ రాజుకు వేర్వేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గంట్ల గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పెద్దలు చొరువ చూపి విద్య హెర్బ్స్ కంపెనీని సత్వరం మూసి వేయించాలని డిమాండ్ చేశారు. అజీజ్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, ఉడుగుల రాజు, భరత్, సతీశ్, భద్రయ్య, శివ, వెన్నె భరత్, శివశంకర్, అజయ్, బాలకృష్ణ, సాదిక్, వీరన్న, నిర్మల్ రాజు, చొక్కం పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

తొర్రూరు, జూన్ 13 : మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ వై. రమ అన్నారు. యుక్తవయసులో ఉన్న ఆడపిల్లలు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా లేకపోతే వ్యాధులు సంక్రమిస్తాయని, తప్పనిసరిగా పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. క్యాన్సర్‌తో పాటు బ్రెస్ట్ క్యాన్సర్ ద్వారా మహిళలు అధికంగా ఇబ్బందులు పడుతున్నారని తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సంస్థ ఆధ్వర్యంలో 170 మంది మహిళలకు నెలసరి కిట్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ శైలజ, శోభ, సరిత, ఎం. రమ తదితరులు పాల్గొన్నారు.

'దాడులను తక్షణమే నిలిపివేయాలి'

తొర్రూరు, జూన్ 13 : గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలపై జరుగుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి అనపురం వెంకన్న అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు గ్రామాల్లో కార్పొరేట్ స్థాయిలో తాము తక్కువ ధరలకే వైద్యం అందిస్తున్నా గుర్తించకుండా దాడులకు పాల్పడుతున్నారని, నకిలీ వైద్యులని కించపర్చడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత 30 ఏళ్లనుంచి ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులకు హామీలు తప్ప అమలు చేసింది లేదన్నారు. ప్రభుత్వాలు మారినపుడల్లా దాడులు చేస్తూ కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యులు అంకుష్, బీమయ్య, సత్యం, అంబదాసు, హన్మంతు, వెంకటేష్, నవీన్, ప్రకాశ్, రాజమౌళి పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

అభివృద్ధికి నిధులు కేటాయించాలి

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, జూన్ 13 : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపదాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించాలన్నారు. నియోజకవర్గంలో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు పూర్తి చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారని, మాజీమంత్రి దయాకర్ రావు రిజర్వాయర్ పేరుతో కోట్ల రూపాయల కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. పాలకుర్తిలో డిగ్రీ కళాశాల, తొర్రూరులో వంద పడకల ఆస్పత్రి, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

● మామూళ్ల మత్తులో విద్యాశాఖ అధికారులు

తొర్రూరు, జూన్ 13 : ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాలోత్ సురేష్ బాబు అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల అలసత్వం వల్ల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కాన్సెప్ట్, డిజీ, ఇంటర్నేషనల్ పేర్లతో పాఠశాలల పేర్లు మార్చుకుని విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తూ సీబీఎస్‌ఈ సిలబస్ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోట్‌బుక్స్, పుస్తకాలు, యూనిఫామ్స్, డైరీలతో సహా ప్రైవేటు పాఠశాల నిర్ణయించిన ధరలకే కొనాలని హుకుం జారీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా పేరెంట్స్ కమిటీలు లేవని వెంటనే ప్రైవేటు పాఠశాలలో పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు ముఖేష్, నితిన్, వీరు ఉన్నారు.